# కుశ ద్వీపం

పిల్లలూ ఇప్పుడు సప్తద్వీపాలలో నాలుగవది అయిన కుశ ద్వీపం గురించి తెలుసుకుందామా? కుశ ద్వీపానికి సార్వభౌముడు జ్యోతిష్మత చక్రవర్తి. ఆయనకి కూడ ఏడుగురు కొడుకులు అని, వారి పేర్లు వరుసగా

- ఉద్భిద,
- వేణుమంత,
- స్వైరథ,
- లవణ,
- ధృతి,
- ప్రభాకర,
- కపిల

అని తెలుస్తోంది. కుశ ద్వీపంలో సప్త పర్వతాల శ్రేణులు ముఖ్యమయినవి అని వాటి పేర్లు వరుసగా

- విద్రుమ,
- హేమశైల,
- ద్యుతిమాన్,
- పుష్పవాన్,
- కుశేశయ,
- హరి,
- మందర



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అలాగే సప్త నదులు ఈ ద్వీపాన్ని పావనం చేస్తూ ఉంటాయి అట. ఆ నదుల పేర్లు

- ధూతపాప,
- శివ,
- పవిత్ర,
- సమ్మతి,
- విద్యుదంభ,
- మాహ్వన్య,
- సర్వపాపహర.

అసలు ఈ ద్వీపానికి ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసా ? ఆ ద్వీపానికి తలమానిక స్వరూపం, తెలుగులో మనం రెల్లుగడ్డి లేక కాకి చెరుకు గడ్డి లేక బిల్లుగడ్డి అని పిలుచుకునే ఒక రకమయిన గడ్డి చెట్టు.

అదర్రా పిల్లలూ కుశ ద్వీప సంగతులు.

ఈ వివరాలు అన్నీ నాకు ఎలా తెలుసు అని అనుకుంటున్నారా ? బోలెడన్ని పుస్తకాలు, పురాణాలు చదివితే తెలిసింది. మీరు కూడ బోలెడన్ని తెలుగు పుస్తకాలు చదవాలని నా కోరిక.

కాబట్టి మీ తలిదండ్రులని మీకు తెలుగు పుస్తకాలు కొనిపెట్టమని అడిగి, పట్టుబట్టి కొనుక్కుని చదవుకోండి. మన పుస్తకాలలో చాలా విజ్ఞానం ఉంది. ఆ జ్ఞాన విజ్ఞానాలే పెద్దయ్యాక మీకు ఉపయోగపడతాయి.


PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎవరికి అయినా ఇక్కడ ఉన్నవి తప్పు అనిపిస్తే, లేదా ఇతర విశేష వివరాలు తెలిస్తే పంపించండి, సంతోషంగా ఆ వివరాలు ఇక్కడ పొందుపరుస్తాను.

మీ వంశీ

**Keywords: kuSa dweepam, kuSa dwIpam, sapta dwIpamulu, sapta dweepAlu, dhUtapApa, Siva, pavitra, sammati, vidyudambha, maahvanya, sarvapApahara, vidruma, hEmaSaila, dyutimaan, pushpavAn, kuSESaya, hari, mandara**



PDF created with pdfFactory trial version www.pdffactory.com